# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 279 | వరంగల్ | మంగళవారం, 11 ఆగస్టు 2026 | పేజీలు : 02


## వరంగల్ ఐటీఐని 'హబ్'గా అప్ గ్రేడ్ చేయాలి

- పీఎం-సేతు కింద హాస్టల్ మంజూరు చేయండి
- కేంద్ర మంత్రి జయంత్ చౌదరికి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య వినతి



**పాలకుర్తి వాణి, వరంగల్ వ:** రంగల్ ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ (ఐటీఐ)ను పీఎంసేతు పథకం కింద 'స్పోక్' నుంచి 'హబ్'గా అప్‌గ్రేడ్ చేయాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య కేంద్ర నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపకత శాఖ సహాయ మంత్రి జయంత్ చౌదరిని కోరారు. సోమవారం న్యూఢిల్లీలో కేంద్ర మంత్రిని కలిసి వినతి పత్రం అందజేసి వివరించారు.

# వానల కోసం మహా వరుణయాగం

## పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి దంపతులు

**పాలకుర్తి వాణి, నల్గొండ :**

నాగార్జునసాగర్‌లోని విజయ్ విహారం వద్ద కృష్ణా నది ఒడ్డున నిర్వహించిన వరుణ యాగంలో ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి దంపతులు పాల్గొని రుత్వికుల మార్గదర్శకత్వంలో యాగక్రతువులను నిర్వహించి పూర్ణాహుతి సమర్పించారు. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారి ఆలయ అర్చకులు, వేదపండితుల ఆధ్వర్యంలో 108 మంది రుత్వికులతో 11 హోమగుండాలతో వరుణదేవుని అనుగ్రహాన్ని ఆకాంక్షిస్తూ వైదిక విధానంలో హోమక్రతువులు నిర్వహించారు. ఈ పవిత్ర యాగంలో మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు. దివ్యమైన ఆధ్యాత్మిక వాతావరణంలో కృష్ణా, గోదావరి పరీవాహక ప్రాంతాల్లో సమృద్ధిగా వర్షాలు కురవాలని ముఖ్యమంత్రి ప్రార్థించారు. రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, సుభిక్షంగా జీవించాలన్న సంకల్పంతో ఈ వరుణ యాగం నిర్వహించామని తెలిపారు. భారతీయ సంస్కృతిలో వర్షాలు కురవాలని యాగాలు, యజ్ఞాలు, పూజలు నిర్వహించడం పూర్వీకుల నుంచి వస్తున్న ఆధ్యాత్మిక సంప్రదాయం. ఒకవైపు శాస్త్రీయ అంచనాలు, ప్రణాళికలతో ప్రభుత్వం ముందుకు వెళ్తూనే వర్షం, వ్యవసాయం, ప్రకృతి, మానవ జీవితం పరస్పర సంబంధాన్ని ప్రతిబింబించే సంస్కృతి, సంప్రదాయాలను గౌరవిస్తూ ప్రకృతి అనుగ్రహించాలని వేడుకున్నారు. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం ఎల్ నినో కారణంగా రాష్ట్రంలో ఈసారి వర్షపాతం సాధారణం కంటే తక్కువగా నమోదయ్యే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఈ మహా వరుణయాగాన్ని నిర్వహించింది. ఈ పవిత్ర వరుణయాగ కార్యక్రమంలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, కొండా సురేఖ, ప్రభుత్వ సలహాదారులు కె.కేశవ రావు, పి. సుదర్శన్ రెడ్డి, మాజీ మంత్రి కె. జానారెడ్డి తో పాటు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.










పాలకుర్తి వాణి | 2 | మన పల్లె.. మన ముచ్చట్లు | మంగళవారం, 11 ఆగస్టు 2026
epaper.palakurthivani.com

# గీత కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

- **గీతన్న చైతన్య యాత్రకు మద్దతు తెలిపిన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ**




**పాలకుర్తి వాణి, జనగామ :** తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికలకు ముందు కల్లుగీత కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని కల్లుగీత వృత్తిని ఆధునికరించి అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చి అమలు చేయకపోవడం ఇచ్చిన హామీలను విస్మరించడమే అని తక్షణం కల్లుగీత కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం ప్రభుత్వం పూనుకోవాలని సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఆగస్టు 2 నుండి 18 వరకు అమరుల యాదిలో గీతన్నల చైతన్య యాత్ర ఈరోజు జనగామ పట్టణం కు చేరుకుంది.ఈసందర్భంగా గీత కార్మికులు పెద్ద ఎత్తున యాత్ర బృందానికి స్వాగతం పలికి సూర్యాపేట రోడ్డు నెల్లుట్ల శివారు నుండి పట్టణంలోని ఓం సాయి గార్డెన్ వరకు భారీ ఎత్తున డప్పు చప్పుడు నృత్యాలతో భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు.అనంతరం జిల్లా కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య అధ్యక్షతన బహిరంగ సభలో సంఘం రాష్ట్ర అధ్యక్షలు ఎం. వి.రమణ మాట్లాడుతూ పెన్షన్ 4 వేలకు పెంచుతామని, ఎక్స్‌గ్రేషియా 10 లక్షలు ఇస్తామని అవి కూడా నెల రోజుల లోపే ఇస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో చెప్పార.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 30 నెలలు కావస్తుంది కానీ ఇప్పటివరకు అమలుకు నోచుకోలేదని వారు అన్నారు. పాపన్న నిర్మించిన కోటలను పరిరక్షించి పర్యాటక కేంద్రాలుగా గుర్తించి నిధులు కేటాయించాలని ఈసందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఈ బహిరంగ సభలో రాష్ట్ర కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు సుప్రజ హాస్పిటల్ ఎండి శిగ విజయ్ కుమార్, హైకోర్టు న్యాయవాది నలుమాసు కృష్ణ జిల్లా అధ్యక్షులు బూడిది గోపి తదితరులు ప్రసంగించారు.ఈకార్యక్రమంలో బస్సు యాత్ర బృందం నాయకులు ఉష గొని వెంకట నరసయ్య గైని వెంకన్న చౌగోని సీతారాములు గైని సాంబయ్య సంఘం మాజీ కార్యదర్శి భీమగోని చంద్రయ్య జనగామ మున్సిపల్ కౌన్సిలర్లు పాముకుంట్ల ప్రసాద్, గోపగోని సుగుణాకర్, బూడిది జ్యోతి, జిల్లా గౌరవాధ్యక్షులు కుర్ర ఉప్పలయ్య, ఆర్టిఏ మెంబర్ సిలువేరు అభి గౌడ్, సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ సురుగు రాజేష్, సంఘం జిల్లా నాయకులు కమ్మగాని నాగన్న, మాచర్ల రఘురాములు, కంకటి రాజన్న, ఫరీదుల భాస్కర్, బండపల్లి శంకరయ్య, బాల్య ఉమాపతి, బస్వాగోని మహేందర్, కుర్ర రాజు, నామాల యాదగిరి, కమ్మగాని పరశురాములు, తాళ్లపల్లి మదర్, బాల్నే రాజయ్య, తాళ్లపల్లి అశోక్, భైరగొని బలరాం, యాదన్న, పోతుగంటి కృష్ణమూర్తి, బత్తిని సురేందర్, మూల కిరణ్, ఘనగోని రమేష్, పులి శ్రీనివాస్, నాయిని యాదగిరి, మిట్ట బిక్షపతి, మూల వైకుంఠం, ఆంజనేయులు, పాముకుంట్ల కృష్ణమూర్తి, దూలం సత్తయ్య, జనగామ జిల్లా గోపా జిల్లా కార్యదర్శి బైరగోని శ్రీనివాస్, Adults విద్యాసాగర్,కోశాధికారి దూడల రాజా సంపత్ పాల్గొన్నారు.



# కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా రాస్తారోకో

**క్విట్ ఇండియా స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను ఉధృతం చేస్తాం**

**సీఐటీయూ జిల్లా అధ్యక్షులు రాపర్తి రాజు**

**పాలకుర్తి వాణి, ఘనపూర్ :** జైల్ భరో కార్యక్రమంలో భాగంగా ఘనపూర్ మండల కేంద్రం లోని సిపిఎం పార్టీ కార్యాలయం నుంచి గాంధీ చౌరస్తా వరకు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన నిర్వహించి, అనంతరం గాంధీ చౌరస్తాలో రాస్తారోకో చేపట్టారు. సీఐటీయూ, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ప్రజా సంఘాల నాయకులు లింగనబోయిన కుమార్, పోలాసు కిష్టయ్య, లింగనబోయిన శ్రీకాంత్,కత్తుల రాజు బాధ్యత వహించగా ముఖ్యఅతిథిగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు రాపర్తి రాజు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి ఇర్రి అహల్య, రైతు సంఘం జిల్లా కార్యదర్శి భూక్య చందు నాయక్,మత్స్యకార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మునిగెల రమేష్, ప్రజాసంఘాల నాయకులు తోడెంగల ఐలయ్య, ఎడ్ల రాజు, గట్ల మల్లారెడ్డి మంద మహేందర్,చిలుముల్ల భాస్కర్,పోలాసు పరమేష్ ఇప్పగూడెం, రంగరాయగూడం ఉప ఉపసర్పంచ్ లు మునిగే నరసింహులు, లింగనబోయిన రాజు, ఎదునూరి యాకయ్య, మేదరబోయిన కరుణాకర్,బైరపాక విజయ్, సింగపురం అనిల్, యం మల్లయ్య, వంగపండ్ల సోమయ్య,దాసరి కొమురయ్య,దైద కుమార్, గోడిశాల యాదగిరి, కొలిపాక వెంకటయ్య, తాటికొండ నాగరాజు, సారయ్య, గుర్రం మహేష్, గాదె బక్కయ్య ,రైతులు వ్యవసాయ కూలీలు మున్సిపల్ జిపి కార్మికులు పాల్గొన్నారు.



# మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు భాస్కర్ జన్మదిన వేడుకలు

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** జిల్లాలోని పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గాదెపాక భాస్కర్ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ,మండల కాంగ్రెస్ అధ్యక్షులు పోగు శ్రీనివాస్ పాల్గొని కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసు హరీష్, నియోజకవర్గ యూత్ ఉపాధ్యాక్షులు గోనె మహేందర్ రెడ్డి,సీనియర్ నాయకులు గుగ్గిళ్ల ఆదినారాయణ,నారగోని ఎల్లయ్య,నలమాస రమేష్,గోనె మధు,మండల యువజన నాయకులు గోల్లూరి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని సేవగా మలచాలి

**గౌడ్ ప్రజాప్రతినిధులకు డాక్టర్ బండి సాయన్న గౌడ్ సూచన**

**ఖమ్మంలో గోపా ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులకు ఘన సన్మానం**

**పాలకుర్తి వాణి, ఖమ్మం :** ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని పదవిగా కాకుండా బాధ్యతగా భావించి, అంకితభావంతో ప్రజలకు సేవ చేయాలని గౌడ్ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (గోపా) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బండి సాయన్న గౌడ్ పిలుపునిచ్చారు. రాజకీయాలకు అతీతంగా ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ గ్రామాలు, పట్టణాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఖమ్మం జిల్లా గోపా ఆధ్వర్యంలో గ్రామ సర్పంచులు, ఉపసర్పంచులు, కౌన్సిలర్లుగా ఎన్నికైన గౌడ్ ప్రజాప్రతినిధులకు ఖమ్మం పట్టణంలోని ఐఎంఏ హాల్‌లో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బండి సాయన్న గౌడ్ మాట్లాడుతూ “అందివచ్చిన అవకాశంతో అందరికీ సేవ చేద్దాం” అన్నారు. ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవడం ప్రజాప్రతినిధుల ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. పదవి శాశ్వతం కాదని, ప్రజలకు చేసిన సేవ మాత్రమే చిరస్థాయిగా నిలుస్తుందని అన్నారు. మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ గౌడ్, రాష్ట్ర హస్తకళల చైర్మన్ నాయుడు సత్యనారాయణ,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడారు.డాక్టర్ బొల్లికొండ శ్రీనివాస్ రావు గౌడ్ సభాధ్యక్షత వహించారు. కార్యక్రమ నిర్వహణ బాధ్యతలను గోపా రాష్ట్ర ఉపాధ్యక్షులు గుడిద శ్రీనివాస్ గౌడ్ చేపట్టారు. కార్యక్రమంలో జిల్లా గోపా గౌరవ అధ్యక్షులు డాక్టర్ రాజశేఖర్ గౌడ్, జిల్లా గోపా ప్రధాన కార్యదర్శి బొలగాని శ్రీనివాస్ రావు గౌడ్, జిల్లా గోపా కోశాధికారి యాదగిరి గౌడ్, జిల్లా గౌడ్ సంఘం అధ్యక్షుడు కత్తి నెహ్రూ గౌడ్, అమరగాని వెంకన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.






# డ్రగ్స్ గంజా యి రోడ్డు భద్రతపై వినూత్న అవగాహన కార్యక్రమం

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో ప్రతి సోమవారం జరిగే వారసంత సందర్భంగా డ్రగ్స్ గంజాయి రోడ్డు భద్రతపై పోతురాజు వేషధారణలో సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలం ZPHS గోరంట్ల పాఠశాలకు చెందిన తెలుగు ఉపాధ్యాయులు సామాజిక కార్యకర్త రాచకొండ ప్రభాకర్అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రమంతటా ఘనంగా జరుపుకునే పండుగల్లో ఎంతో ప్రాముఖ్యత కలిగింది బోనాల పండుగ ప్రజలంతా ఎట్లాంటి అనారోగ్యాల బారిన పడకుండా ఉండాలని అమ్మవారిని గ్రామ దేవతలను కోరుకుంటూ జరుపుకునే పండుగ ఇది పోతురాజు బలం ధైర్యం చెడును తరిమికొట్టే శక్తికి ప్రతీక గా ఉంటాడు. డ్రగ్స్, గంజాయి, ధూమపానం పొగాకు ఉత్పత్తులు, మత్తు పదార్థాలు సేవించకుండా ఉండాలని వాటి వల్ల ఎన్నో శారీరక మానసిక ఆర్థిక సామాజిక నష్టాలు కలుగుతాయని వాటికి దూరంగా ఉండే తమను తాము రక్షించుకోవాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రవి, తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341